రెవెన్యూ అధికారుల తనిఖీల్లో బయటపడుతున్న పెద్ద తిమింగలాలు.?

అధికారాన్ని అధికారులను అడ్డు పెట్టుకొని కోట్లు భూములు కాజేసిన వైనం

విచారణలో వెలుగు చూస్తున్న విస్తు పోయే వాస్తవాలు ..తనిఖీలు ముమ్మరం

రైస్ మిల్ మాధవరెడ్డి, నిమ్మనపల్లి జడ్పీటీసీ భర్త కె.వెంకట్రమణారెడ్డి ఇళ్లలో సోదాలు



విశాలాంధ్ర-మదనపల్లె : మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం రాత్రి భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న సంగతి విదితమే. ప్రమాద ఘటనను పరిశీలించిన ఉన్నత స్థాయి అధికారులు ఇందులో కుట్ర కోణం ఉందని ఇది ప్రమాదం కాదని తేల్చి చెప్పారు. ఆ దిశగా రెవెన్యూ అధికారులు మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని మండల కేంద్రాల తాసిల్దార్ కార్యాలయాల రికార్డులను పరిశీలిస్తున్నారు. ఈ పరిశీలనలో పెద్ద పెద్ద తిమింగళాలు తెరపైకి వస్తు న్నాయి. విస్తుపోయే వాస్తవాలు వెలుగు చూస్తు న్నాయి. గతంలో ఇక్కడ ఆర్డీవోగా పనిచేసిన మురళి అప్పటి జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి అత్యంత సన్నిహితు డుగా ముద్ర ఉంది. ఇదే క్రమంలో మదనపల్లెకు చెందిన రైస్ మిల్ మాధవరెడ్డి, నిమ్మనపల్లె జడ్పీటీసీ ప్రమీల భర్త వెంకట్రమణారెడ్డి లు మంత్రి పెద్దిరెడ్డి కి బినామీ లుగా తెలుస్తోంది. వీరిరువురూ ఐదేళ్ల వైసీపీ పాలనలో వందలకోట్లు విలువైన భూములు దోచుకోవ డమే కాకుండా అధికారాన్ని, అధికారులను అడ్డం పెట్టుకొని ప్రభుత్వం నుంచి భూనష్టపరిహారం కింద కోట్లు కొల్లగొట్టినట్లు విచారణలో తేట తెల్లం అవుతోంది. ఈ క్రమంలో పోలీసులు, రెవిన్యూ అధికారులు తనిఖీ లను ముమ్మరం చేశారు. మదనపల్లె లోని వీరి ఇళ్లలో రెవెన్యూ సిబ్బంది రికార్డులను పరిశీలిస్తున్నారు. పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య గోప్యంగా రికార్డుల తనిఖీ లను అధికారులు ముమ్మరం చేశారు. వీరికి సహకరిం చిన పాత ఆర్డీఓలు మురళి, హరిప్రసాద్ లను సైతం రెండు రోజులుగా స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ శ్రీధర్ చేకూరి, ఎస్పీ విద్యాసాగర్ నాయుడులు విచారిస్తున్నారు.తవ్వే కొద్దీ వైసీపీ ఐదేళ్ల పాలనలో ఆక్రమిత భూములు, వివాదాస్పద భూములను వందల ఎకరాల పెద్దిరెడ్డి బినామీలు కొల్ల గొట్టినట్లు బయట

2

విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 24, జులై - 2024 | 8 పేజీలు

ప్రజల హక్కుల కోసం పోరాటం సాగిస్తాం

సంకీర్ణ ప్రభుత్వంలోనూ రాష్ట్ర హక్కులు తాకట్టు పెట్టిన టిడిపి

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణ

వివరాలు మెయిన్‌లో



రక్తదానం ప్రాణదానంతో సమానం

జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి

విశాలాంధ్ర -కడప : అన్ని దానాల్లోకల్లా రక్తదానం మహత్తర పుణ్యకార్యం అని, రక్తదానం ప్రాణదానంతో సమానం అని.. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్నారు.మంగళవారం రక్తదాన వారోత్స వాల్లో భాగంగా.. రిమ్స్ జిజిహెచ్ లోని బ్లడ్ బ్యాంకులో.. జిల్లా కలెక్టర్ శివశం కర్ లోతేటి రక్తదాన కార్య క్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో

2



క్రూరంగా చంపి పాతిపెట్టిన కేసులో ముద్దాయికి జీవిత ఖైదు

విశాలాంధ్ర - సుండుపల్లె : క్రూరంగా చంపి పాతిపెట్టిన కేసులో ముద్దాయికి జీవిత ఖైదును ఐదవ అదనపు జిల్లా జడ్జి ఎస్.కృష్ణన్ కుట్టి, ఐదవ అదనపు జిల్లా రాయచోటి పోలీసుల వివరాలమేరకు నంద్యాల ధనలక్ష్మి, వైఫ్ ఆఫ్ నంద్యాల ఆనంద్,వయస్సు 35 సంవత్సరాలు,పెద్ద బలిజపల్లి, టి. సుండుపల్లి మండలం, అన్నమయ్య జిల్లా. నంద్యాల ఆనంద్ మరియు అతని భార్య ఇద్దరు కలిసి బతుకు దెరువు కోసం కువైట్‌కు

2

బయటపడుతున్న పెద్ద తిమింగలాలు.?

(మొదటి పేజీ తరువాయి)

పడుతున్నాయి. ఈ లెక్క ఎంత అనేది అధికారులకు ఇంతవరకు అంతు పట్టడం లేదు. వివాదాస్పద భూములను కైవసం చేసుకోవడం లో రైస్ మిల్ మాధవరెడ్డి సిద్ధ హస్తుడనే పేరుంది. దానికి తోడు రాజకియ అండ, అధికారుల ప్రసన్నం మెండుగా ఉండడంతో ఇదే అదునుగా వైసీపీ పాలనలో దొరికినంత దోచుకున్నట్లు తెలుస్తోంది. వివాదాస్పద భూములను టార్గెట్ చేసి అందులో ఓ కక్షి దారున్ని నయానో, భయానో దగ్గరికి చేర్చి అతని వద్ద ఉన్న భూ రికార్డుల ఆధారంగా అగ్రిమెంట్ చేసుకుని, ఆ రికార్డులను తనకు అనుకూలంగా ఉన్న అధికారుల ద్వారా ఎన్ఓసీ తీసుకుని తన పేర రిజిస్టర్ చేసుకోవడం పరిపాటిగా మార్చుకున్నాడు. తద్వారా రోడ్డులకో, ప్రాజెక్టులకు ప్రభుత్వం భూములు తీసుకునే క్రమంలో నష్ట పరిహారం కింద కోట్లలో ప్రభుత్వ సొమ్ము కాజేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రెవెన్యూ అధికారులు రైస్ మిల్ మాధవరెడ్డి ఇంట్లో నుంచి కంప్యూటర్లు, హార్డ్ డిస్క్ లు, కొన్ని కీలక డాక్యుమెంట్లను సబ్ కలెక్టర్ కార్యాలయానికి తరలించడంతో పాటు అతని ఇంట్లో సుమారు 20 మంది రెవెన్యూ సిబ్బంది విస్తృత తనిఖీలు చేస్తుండడం ఆరోపణలకు బలమిస్తోంది.

ముద్దాయికి జీవిత ఖైదు

(మొదటి పేజీ తరువాయి)

వెళ్లరు.ఆనంద్ బార్య ధనలక్ష్మి ఎవరితోనో అక్రమ సంబంధం పెట్టుకొని వుందని తెలిసి ఆనంద్ చాలా సార్లు హెచ్చరించినా వినకపోయే సరికి కువైట్ నుండి ఎవ్వరికీ తెలియకుండా 2004 వ సం.లో సుండుపల్లికి తీసుకొని వచ్చి రాత్రి సమయంలో ఉరీటువంక వద్దకు తీసుకొని వెళ్లి అక్కడ కట్టెతో బలంగా తలపై కొట్టి చంపి అక్కడే ఇసుకలో పూడ్చిపెట్టి అక్కడ నుండి ఎవరికి తెలియకుండా తిరిగి కువైట్ వెళ్లిపోయినట్లు, నంద్యాల ధనలక్ష్మి అమ్మ పోకల చిన్నక్క సండుపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు మేరకు అప్పటి ఎస్ ఐ ఎం.వెంకటేశ్వర్లు కేసు నమోదు చేశారు.నందున,2007 వ సం.లో ఆనంద్ సుండుపల్లికి వచ్చుసరికి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినారు.అప్పటి రాయచోటి రూరల్ సీఐ యం. ఖాసింసాహెబ్ ఎస్ఐ యం.వెంకటేశ్వర్లు ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. అంతట రాజశ్రీ కోర్టు కేసు పూర్వోపరాలు విచారించన పిమ్మట ముద్దాయికి జీవిత ఖైదును విధించినారని రాయచోటి రూరల్ సీఐ ఎం.తులసీరామ్ సుండుపల్లి ఎస్ఐ ఎస్కెఎం హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు.

వసతి గృహాలను తనిఖీ చేసిన వైవియు విసి

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం బాలుర బాలికల వసతి గృహాలను వై వి యూ ఉపకులపతి ఆచార్యకే కృష్ణారెడ్డి కుల సచివులు ఆచార్య ఎస్ రఘునాథరెడ్డి, ఉప ప్రధానాచార్యులు పి.పద్మ తో కలిసి తనిఖీ చేశారు. మంగళవారం మధ్యాహ్నం భోజన సమయంలో వారు వసతి గృహానికి వచ్చారు. విద్యార్థులు తింటున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మాట్లాడారు. అనంతరం కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మరిన్ని సౌకర్యాల గురించి ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడారు. సిబ్బందితో సమావేశమై విద్యార్థులకు నాణ్యమైన , పోషకాలతో కూడిన ఆహార పదార్థాలను తయారు చేయాలని సిబ్బందికి సూచించారు. వంటశాల, డైనింగ్ హాల్ ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశాలు ఇచ్చారు. ఆకస్మిక తనిఖీలు ఉంటాయని తెలిపారు. బాధ్యతారహిత్యంగా ఎవరు వ్యవహరించకూడదని సూచించారు. అనంతరం నీటి నిల్వ ట్యాంకులను పరిశీలించారు. విసి వెంట ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

(మొదటి పేజీ తరువాయి)

మొద టగా స్వచ్ఛందంగా రకదానం చేసి.. జిల్లా అధికారులతో పాటు జిల్లా ప్రజల్లో స్ఫూర్తిని నింపారు. రక్తదానం చేసిన అనంతరం బ్లడ్ బ్యాంకులో రక్త సేకరణ ల్యాబులను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ.. అన్ని దానాలకన్నా రక్తదానం ఎంతో మహత్తరమైన పుణ్యకార్యం అన్నారు. రక్తదానం... ప్రాణ దానంతో సమానం ఆన్నారు. ఆపత్కర సమయాల్లో ఒక్క రక్తపు బొట్టు కూడా వేల కట్టలేనంత విలువైనదన్నారు. రక్తదాన వారోత్సవాల్లో భాగంగా... ముందుగా 300 మందికి పైగా వైద్యులు, వైద్య సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా 36 సార్లు రక్తదానం చేసిన పాతాలజీ వైద్యసిబ్బంది కె. విజయ్ కుమార్ కు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఆపద సమయాల్లో రక్తదానం చేసి ప్రాణాలను కాపాడడానికి ప్రతిఒక్కరూ రక్తదానం చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు. విరివిగా రక్తదానం చేయడం ద్వారా... జిల్లాలోని అన్ని బ్లడ్ బ్యాంకుల్లో రక్తం అందుబాటులో ఉంటుందన్నారు. సాధారణంగా 18 సంవత్సరాలు నిండినప్పటి నుంచి 62 సంవత్సరాల లోపు రక్త దానం చేయవచ్చునన్నారు. ప్రతి వ్యక్తి సంవత్సరానికి నాలుగు సార్లు రక్తదానం చేయవచ్చునని, ఆ రకంగా 42 సంవత్సరాల

కాలంలో 168 సార్లు రక్తదానం చేయడం ద్వారా 168 మంది ప్రాణదానం చేసినవారవుతారన్నారు. కోవిడ్ నేపథ్యంలో "సురక్షితమైన రక్తం - ప్రాణాలను కాపాడుతుంది" అనే నినాదంతో ప్రభుత్వం ముందుకు వెలుతోందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో గంగాధర్ గౌడ్, కడప నగరపాలక అదనపు కమిషనర్ రాకేష్,జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. రామాదేవి, సూపర్ స్పెషాలిటీ సూపరింటెండెంట్ డా. సురేశ్వర్ రెడ్డి, రిమ్స్ ప్రిన్సిపాల్ డా.ఏ. సురేఖ, ఆర్ఎంఓ డా. శ్రీనివాసులు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి నాగేశ్వరరావు, పలువురు జిల్లా అధికారులు, వైద్యవిద్యార్థులు, నర్సింగ్ సింబంది తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ స్థలాలతో....ఆరోగ్యం ఖాళీ !

విశాలాంధ్ర-రాయచోటి :రాయచోటి పట్టణం దినదినాభివృద్ధి చెందుతుంది. పట్టణ సరిహద్దు ప్రాంతాలు క్రమంగా విస్తరిస్తుంది. కానీ పట్టణంలో ఉన్న ఖాళీ స్థలాలు కంపోస్ట్ యార్డులుగా తలపిస్తున్నాయి. మురుగు కాలువలు అడవిని తలపించేలా పిచ్చి మొక్కలు, విష సర్పాలు సంచరించు దట్టమైన పొదలు ఆకతాయిలకు అడ్డాగా మారాయి. ఇది రాయచోటి పట్టణం ఖాళీ స్థలాల దుస్థితి వందల సంఖ్యలో ఉన్న ప్రైవేటు ఖాళీ స్థలాలు మున్సిపాలిటీ అధికారులు వదిలేశారు. కొన్నిటిని గుర్తించి అధికారులు పన్ను వేస్తున్నారు. కొందరికైతే నోటీసులిచ్చి సరిపెడుతున్నారు. వారి నిర్లక్ష్యం కారణం ఈ స్థలాలన్నీ కంపోస్ట్ యార్డుల్లా మారి ప్రక్కనే నివసిస్తున్న వారిని తీవ్ర ఇక్కట్లకు గురిచేస్తున్నాయి. దోమలు పెరిగి అనారోగ్యం పాలు చేస్తున్నాయి. అధికారులు మొక్కుబడిగా చర్యలు చేపడుతుండడంతో ఖాళీ స్థలాల పక్కన నివసించేవారు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. ఖాళీ స్థలాలను గుర్తించి వాటి యజమానులకు నోటీసులు అందించాల్సి ఉంది. కానీ మున్సిపాలిటీ అధికారులు ఆ దిశగా దృష్టి సారించడం లేదు. దీంతో యజమానులు కూడా ఎన్నో ఏళ్ళు స్థలాలు ఖాళీగా ఉన్న మనల్ని అడిగేది ఎవరన్నట్లు సంవత్సరాలు తరబడి స్థలాలను ఖాళీగానే వదిలేస్తున్నారు. వాస్తవానికి ఖాళీ స్థలాల్లో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి దానికైనా ఖర్చును కూడా యజమానుల నుంచి వసూలు చేయాలి. అయితే ఇవేమీ అమలు అవుతున్న దాఖలాలు లేవు. ఖాళీ స్థలాల నిర్వాహకుల దగ్గర నుంచి పన్ను వసూలు చేస్తే మున్సిపాలిటీకి ఆదాయం వస్తుంది. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఖాళీ స్థలం క్యాపిటల్ విలువ మీద 0.2 శాతం పన్ను రూపంలో కట్టించుకోవాల్సి ఉంటుంది. అసలే వర్షాకాలం వానలు పడి ఆయా స్థలాల్లో మురుగునీరు నిల్వ ఉంటే దోమల బెడద పెరిగిపోతుంది. విష సర్పాలు సైతం సంచరించే ప్రమాదం లేకపోలేదు. వాటన్నిటిని సానిటరీ ఇన్స్పెక్టర్లు పరిశీలించి ఖాళీ స్థలాలను గుర్తించి ఆయా యజమానులు పిలిపించి అభివృద్ధి చేసుకోవాలని ఆదేశించాలి. అయితే అధికారుల దిశగా చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ఇళ్ల మధ్యలో ఉన్న ఖాళీ స్థలాలలో చెత్త దిబ్బలను పిచ్చి మొక్కలను తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నూతన పురపాలక చట్టం ప్రకారం ఖాళీ ప్లాట్లు స్థానికులకు ఇబ్బందిగా మారితే అధికారులు సత్వరమే వాటిని గుర్తించి సంబంధిత యజమానులకు నోటీసులు జారీ చేయాలి, గడువులోగా స్పందించకుంటే అధికారులే ఆ ప్లాట్లను చేదును చేయాలి. అపరిశుభ్రత తొలగించి అందుకు ఖర్చు సదరు యజమాని నుంచి వసూలు చేయాలి. కానీ అధికారులు కేవలం సర్వేలకే పరిమితం అవుతున్నారు. పట్టణంలో కొన్ని ప్రాంతాలలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక మురుగునీరు ఇళ్ల మధ్య నిలిసి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దోమల బెడద పెరిగి జ్వరాల బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారు. మున్సిపల్ పరిధిలో ఫాగింగ్ చేయడం లేదు. దోమల నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేక పారిశుద్ధ్యం పనులు గాడి తప్పుతున్నాయని ప్రజల ఆరోపిస్తున్నారు. ఇకనైనా సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి పరిష్కార చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఇంటర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలివ్వాలి - ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం తక్షణం స్పందించి పాఠ్యపుస్తకాలను, యూనిఫాం, బ్యాగ్స్ అందించి విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా సహయ కార్యదర్శి సి బాలసుబ్రమణ్యం డిమాండ్ చేశారు. మంగళవారం కోడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి విద్యార్థులకు అందుతున్న మౌళిక వసతులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్దులకు నాణ్యత కలిగిన భోజనం అందించాలని కోరారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలలోనే ఎంసెట్ పరీక్షలకు ఉచితంగా కోచింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.విద్యార్దుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.ఎఐఎస్ఎఫ్ నాయకులు హరి తదితరులు పాల్గొన్నారు.

పాత విధానంలోనే ఆర్టీసీ బస్సుల ప్రయాణం

స్పందించిన అధికారులు..ప్రయాణికులు, ఉద్యోగస్తుల హర్షం
విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మైదుకూరు ఏపీ ఆర్టీసీ సర్వీసు బస్సులను బ్రహ్మంగారి మఠానికి ఉదయం తెల్లవారుజామున 5.30 నిమిషాలకు బ్రహ్మంగారిమఠం నుండి మైదుకూరుకి తిరిగి వెళుతుంది. అక్కడ నుండి 5: 30 నిమిషాలకు బ్రహ్మంగారి మఠంనికి బయలుదేరి వస్తుంది. ఏడు గంటలకు ఉద్యోగస్తులు విద్యార్థులు వ్యాపారవేత్తలు తమ పనులు నిమిత్తం ఏడు గంటల బస్సు కోసం మఠం సర్కిల్లో ఎదురుచూడడం జరుగుతుంది. కానీ డిపో మేనేజర్ సమయాన్ని మార్చేసి ఉదయం తెల్లవారుజాము వచ్చే సర్వీసును అక్కడ 6.30 బయలుదేరి 7 గంటలకు బ్రహ్మంగారిమఠానికి చేరుకుంటుంది. అయితే తిరిగి అక్కడ నుండి 7:10కి బ్రహ్మంగారి మఠానికి మరో బస్సు బయలుదేరి రావడం జరుగుతుంది. సమయపాలనను పాటించే విధంగా అధికారులు చూడాలని విశాలాంధ్ర దినపత్రిలో వచ్చిన వార్తకు ఆర్టీసీ యాజమాన్యం స్పందించింది. పాత విధానంలోనే ఆర్టీసీ సర్వీసు బస్సులను నడపనున్నారు. దీంతో అటు గ్రామస్తులు, ప్రయాణికులు, ఉద్యోగస్తులు, యాత్రికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రెస్టారెంట్‌ను ప్రారంభించిన ముక్కా ఫ్యామిలీ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల కేంద్రంలో 716 నెంబర్ గల కడప రేణిగుంట జాతీయ రహదారి పక్కన కొత్త ఆర్టీసీ బస్టాండ్ కు వెళ్లే బైపాస్ రోడ్డు ఎదురుగా నాగినేని వెంకటేష్ నాయుడు, పొత్తూరి కిషోర్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి, తనయులు యువకులు సాయి వికాస్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి పివిఎస్ 7 ఫ్యామిలీ రెస్టారెంట్ ను ఘనంగా ప్రారంభించారు. ఫ్యామిలీ రెస్టారెంట్ యాజమాన్యం వరలక్ష్మీ కి,సాయి వికాస్ రెడ్డిలకు పూలబొకె అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వరలక్ష్మీ మాట్లాడుతూ రెస్టారెంట్ ను పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా ఇక్కడ తయారు చేసే వంటలలో నాణ్యత పెరిగినప్పుడు వ్యాపారం బాగా జరుగుతుందని సూచించారు.మెయిన్ రోడ్డు కనుక వ్యాపార అభివృద్ధికి అనుకూలంగా ఉంటుందన్నారు.వ్యాపారం బాగా జరిగి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా గుండయ్యనాయుడు, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సింగమాల మల్లికార్జున రెడ్డి, కట్టా ఉమాదేవి, తిమ్మిశెట్టిపల్లి మణి, సాలవ రమణరాజు, పోలినేని చంగల్ నాయుడు, పోత్తూరు సుబ్రమణ్యం, కిషోర్, కొప్పరపు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీలో 'ఆది' గరంగరం

వైసీపీ సభ్యులను సభకు రప్పించండి

సభాపతిని కోరిన బీజేపీ ఎమ్మెల్యే చదిపిరాళ్ల

విశాలాంధ్ర-యర్రగుంట్ల : శాసనసభ సమావేశాలలో రెండవరోజు జమ్మలమడుగు ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి ప్రసంగించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిన్నాన్న వైఎస్ వివేకానందరెడ్డి హత్య ఉదంతాన్ని ప్రస్తావిస్తూ ఓసారి గుండెపోటని, మరోసారి బాత్రూమ్‌లో కాలుజారి పడ్డారని, ఇంకోసారి టీడీపీ నేతలు హత్య చేశారని డ్రామాలాడారని సభలో గుర్తుచేశారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో భూకబ్జాలు, హత్యలు, సహజ వనరుల దోపిడీ జరిగిందని సభ దృష్టికి తెచ్చారు. తనపై వైఎస్ వివేకానందరెడ్డి హత్య, కోడికత్తి కేసులను బనాయించేందుకు విశ్వప్రయత్నం చేశారని ఆయన సభాపతి దృష్టికి తెచ్చారు. జగన్‌తో సొంత చెల్లెళ్లే విభేదించారని గుర్తుచేశారు. జగన్ ఢిల్లీ ధర్నా అంశాన్ని వైఎస్ షర్మిల తప్పుపట్టిన ఉదంతాన్ని ఎమ్మెల్యే ఆది సభ దృష్టికి తెచ్చారు. ప్రస్తుత సమావేశాల నుండి పారిపోయిన వైసీపీ సభ్యులను సభకు రప్పించాలని ఎమ్మెల్యే ఆది స్పీకర్‌ను కోరారు. ఆడుదాం ఆంధ్ర అన్న వైఎస్ జగన్ సభకు హాజరైతే ఇక్కడ ఆడుకుంటామని ఎమ్మెల్యే ఆది వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కేంద్ర ప్రభుత్వ నిధులను దారి మళ్లించిన ఘనుడు వైఎస్ జగనేనని సభలో ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మ్యాచింగ్ గ్రాంటు నిధులను సైతం గత వైసీపీ పాలకులు మ్యాచ్ బ్యాక్స్‌తో అగ్గిపెట్టారని ఎద్దేవా చేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలన జగన్ చూడాల్సిన అవసరం ఉందని ఈ కారణంగా మాజీ సీఎం సమావేశాలకు హాజరయ్యేలా కఠినంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే ఆది సభాపతిని కోరారు. ముగిసిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు అత్యున్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు) కంటే మెరుగైన తీర్పును ఇచ్చారని గుర్తుచేశారు. ప్రస్తుత కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అధిక నిధుల కేటాయింపుపై సభలో ఎమ్మెల్యే ఆది హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ, జనసేనాని పవన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో ఇండస్ట్రీస్, ఇరిగేషన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇనిస్టిట్యూషన్, టూరిజం రంగాలు పురోగతి సాధిస్తాయని ఎమ్మెల్యే ఆది సభలో ధీమా వ్యక్తం చేశారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ అండదండలు పుష్కలంగా లభిస్తాయని ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సభలో ఆశాభావం వ్యక్తం చేసి తన ప్రసంగాన్ని ముగించారు.

ఉద్యోగులను నిరాశ పరిచిన కేంద్ర బడ్జెట్ :ఎస్‌టిఎఫ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : పాత పెన్షన్ విధానంపై ఎటువంటి స్పష్టమైన ప్రకటన చేయకుండా సిపిఎస్ విధానంలో మాత్రమే మార్పులు తెస్తామని కేంద్ర బడ్జెట్ లో ప్రవేశ పెట్టడం ఉద్యోగ ఉపాధ్యాయులను బడ్జెట్ నిరాశపరిచిందని ఎస్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామాంజనేయులు అన్నారు. ఉద్యోగుల ఇన్కమ్ టాక్స్ కు సంబంధించి పాత విధానంలో పన్నులు చెల్లించే వారికి రాయితీ కల్పిస్తారని అందరూ ఆశిస్తే, మరొక్కసారి కొత్త పన్నుల విధానానికి రాయితీలు ప్రకటించడం ఉద్యోగులను తీవ్ర నిరాశకు గురి చేసే విధంగా బడ్జెట్ ఉందన్నారు. ప్రస్తుత బడ్జెట్లో విద్యారం గానికి 3.25% నిధులను మాత్రమే ప్రభుత్వం కేటాయించిందన్నారు. బడ్జెట్లో 6% విద్యారంగాన్ని కేటాయించాల్సి ఉండగా తక్కువ కేటాయించి విద్యారంగానికి ప్రాముఖ్యత లేనట్లుగా ప్రభుత్వం వ్యవహరించింది అన్నారు. పాత పన్నుల విధానంలో ఏడు లక్షల వరకు ఎలాంటి పన్నులు లేకుండా మినహాయింపు ఇచ్చే విధంగా పన్నుల స్లాబుల విధా నాన్ని సవరించాలన్నారు. కనీసం లక్ష రూపాయల స్టాండర్డ్ డిడక్షన్‌గా మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.ఉద్యోగులకు ప్రయోజనం చేకూర్చే విధంగా తక్షణం పాత పింఛన్ విధానాలపై స్పష్టమైన వైఖరిని ప్రభుత్వం ప్రకటించాలన్నారు.

24న వైవియూలో జాబ్ మేళా

విశాలాంధ్ర-కడప వైవియూ : యోగివేమన విశ్వవిద్యాలయంలో ఈనెల 24వ తేదీ జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు వైవీయూ ప్లేస్మెంట్ సెల్ సంచాలకులు ఆచార్య ఎల్.వి. రెడ్డి తెలిపారు.టీసీఎల్, అపోలో ఫార్మసీ కంపెనీల దాదాపు 200 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ముందుకు వచ్చాయన్నారు. టిసిఎల్ కంపెనీలో ఉద్యోగానికి ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండాలన్నారు.ఫార్మా కంపెనీలలో ఉద్యోగాల కోసం బీఫార్మసీ, ఎం ఫార్మసీ, పీహెచ్డీ చేసినవారు అర్హులని తెలిపారు. ఆశావహులు ఈ నెల 24వ తేదీ ఉదయం 10 గంటలకు విశ్వవిద్యాలయ ఎ.పి.జె అబ్దుల్ కలాం గ్రంథాలయ ప్రాంగణంలో హాజరుకావాలని సూచించారు. నిరుద్యోగ యువత ఈ సదవకాశాల సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్ ఊరటనిచ్చింది

విశాలాంధ్ర-కడప వైవీయూ : కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 2024 వార్షిక బడ్జెట్‌లో రాష్ట్రానికి వివిధ అంశాలలో సుమారు 15వేల కోట్ల రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించడం శుభ పరిణామమని ఆర్థిక శాఖ విశ్లేషకులు డాక్టర్ రమేష్ పిచ్చాయ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. కాగా పోలవరం నిర్మాణం, రాయలసీమ, ప్రకాశం లాంటి వెనుకబడిన జిల్లాలపై దృష్టి పెట్టడం మంచిది. జిల్లాలో కొప్పర్తి పారిశ్రామిక రంగానికి మౌలిక వసతుల కల్పనపై ప్రకటించడం మంచి దైనప్పటికీ ప్రత్యేక హోదా ప్రకటించింటే అభివృద్ధి చెంది ఉండేది.ప్రతి బడ్జెట్ లో నిరుద్యోగానికి స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ల పై కాకుండా నిరుద్యోగానికి శాశ్వితంగా స్వస్తి చెప్పే మార్గం దొరకడం లేదన్నారు.

పలు వార్డులలో పర్యటించిన మండిపల్లి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:రాయచోటి పట్టణంలోని కొత్తపల్లెలో గల 6, 9వ వార్డులలో టీడీపీ నాయకులు మండిపల్లి రాహుల్ రెడ్డి పర్యటించారు. నిరుపయోగ బోర్లను రిపేర్లు చేసి ప్రజలకు నీటిని అందించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తున్నదన్నారు. మున్సిపల్ కమీషనర్ వాసు బాబు, మున్సిపల్ అధికారులతో కలసి స్థానిక సమస్యల పై రాహుల్ రెడ్డి ఆరా తీశారు. రాష్ట్ర మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో పట్టణంలో మౌలిక వసతుల కల్పన పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన తెలిపారు.

నేటి నుండి ఆధార్ స్పెషల్ డ్రైవ్ క్యాంప్

విశాలాంధ్ర - బద్వేలు : పట్టణ పరిధిలోని గాంధీనగర్ పూసలవాడ మెడకలవారిపల్లి కోటవీధి గుంతపల్లె సచివాలయాల్లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ క్యాంప్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలకు ఆధార్ నమోదు ఐదు సంవత్సరాల నుండి 15 సంవత్సరాల వరకు పిల్లల ఆధార్ అప్డేట్ చేస్తున్నారని అలాగే చిరునామా మార్పు 10 సంవత్సరాలకు ఒకసారి బయోమెట్రిక్ అప్డేట్ ఫోన్ నెంబర్ నమోదు చేసుకోవాలనుకునేవారు తమ క్లస్టర్ పరిధిలో చేయించుకోవాలని ఈ కార్యక్రమం 27వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు.

మురికి కాల్వల్లో వ్యర్థాలు తొలగింపు

విశాలాంధ్ర - బద్వేలు : పట్టణ పరిధిలోని బస్టాండ్ వెనుక ఉన్న మహబూబ్ నగర్‌లో కాలవలు నిండి పోయి ఎన్నో సంవత్సరాలుగా మురికి నీరు రోడ్డుపై ప్రవహిస్తూ ఉండ టంతో స్థానికులు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ రితేష్ రెడ్డిదృష్టికి తీసుకు వెళ్లడంతో హుట హుటన శానిటేషన్ సిబ్బంది జెసిబి సహాయంతో మురికి కాలవలను శుభ్రం చేసి రోడ్డుపై ఉన్న వ్యర్థా లను తొలగించి మురికి కాలవ సమస్యలను పరిష్కరించారు.

తిరుమల శ్రీవారిపై అనుచిత వ్యాఖ్యలు చేసినవారిని శిక్షించాలి

విశాలాంధ్ర - రామాపురం : శ్రీ వెంకటేశ్వర స్వామి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన న్యాయవాది కదిరి కృష్ణ పై చట్టపరమైన చర్యలు తీసు కోవాలని అన్నమయ్య జిల్లా విశ్వహిందూ పరిషత్ సంయోజక్ వీరారెడ్డి బజరంగ్దళ్ నాయకులు డిమాండ్ చేశారు. ఒక న్యాయం వృత్తిలో ఉంటూ ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం సమం జసం కాదన్నారు. దీంతో హిందువుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతింటాయని ఇలాంటి వ్యాఖ్యల పట్ల వారు తీవ్రంగా ఖండిం చారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారిపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని క్షమాపణలు చెప్పాలని వారి డిమాండ్ చేశారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరం :ఎస్ఐ త్రిమూర్తి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్ట రీత్యా నేరమని పోరుమామిళ్ల ఎస్ఐ త్రిమూర్తి తెలిపారు. కడప జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు మంగళవారం పోరుమామిళ్ల పట్టణంలోని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే ప్రాంతాల్ని ఎస్ఐ సందర్శించారు. మున్సిపాలిటీ వర్కర్స్‌ల సహాయంతో మద్యం సేవించిన ప్రాంతాలను శుభ్రం చేయించడం జరిగింది. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ హిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని ఎవరు కూడా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం చేయకూడదన్నారు. అటువంటి వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీలు పరిశుభ్రతను పాటించాలి :ఈవోపీఆర్డీ శేఖర్ నాయక్

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీలలో పంచాయతీ సిబ్బంది,పంచాయతీ సర్పంచ్ లు పరిశుభ్రతపైన దృష్టి సారించి,ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పనిచేయ్యాలని ఈవోపీఆర్డీ శేఖర్ నాయక్ తెలిపారు.మంగళవారం ఎంపిడిఓ కార్యాలయంలో గ్రామ సర్పంచ్లు,పంచాయతీ కార్యదర్శిలతో ప్రత్యేక సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో 2024-25 సంవత్సరాలకు గాను సంబంధించిన యాక్షన్ ప్లాన్ నిధులను ప్రణాళికా బద్దంగా వాడుకోవాలని ప్రజా ఆరోగ్య యాప్‌ను ప్రతీఒక్కరూ ఎప్పటికప్పుడు పూర్తిస్థాయిలో గ్రామ సమాచారాన్ని అందులో నిక్షిప్తం చెయ్యాలని ,ప్రతీ కార్యదర్శి గ్రామంలో జరుగుతున్న విధివిధానాలను పంచాయతీ సర్పంచ్ లకు తెలియజేయాలన్నారు.గ్రామాల్లో డంపింగ్ యార్డ్ లను పూర్తిస్థాయిలోకి వినియోగంలోకి తేవాలని,మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్యం పైన దృష్టి సారించి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లు,పంచాయతీ కార్యదర్శిలు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ వెరిఫికేషన్

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని గ్రామాల వారీగా ఇంటింటికి వెళ్లి సచివాలయం సిబ్బంది, కార్యదర్శులు, గ్రామ సంరక్షకురాలు, అసిస్టెంట్ ఇంజనీర్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు ఆ సచివాలయం పరిధిలో ఉన్న గ్రామాల వారిగా ఇంటింటికి వెళ్లి వారి ఆధార్ కార్డు పరిశీలన చేయాలని మండల అభివృద్ధి అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్టుగా తెలిపారు. అందులో భాగంగానే బ్రహ్మంగారిమఠం మండల పరిధిలోని 14 సచివాలయం పరిధిలో ఉన్న గ్రామాల వారీగా వివిద రకాల మొత్తం పింఛన్లు వెరిఫికేషన్ చేయాలని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ అధికారులను కోరినట్లుగా అందులో భాగంగానే మైదుకూరు నియోజకవర్గంలో ఐదు మండలాలలో వెరిఫికేషన్ జరుగుతుందని అందులో భాగంగానే బ్రహ్మంగారి మఠం మండలంలో అన్ని సచివాలయం అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. సచివాలయం సిబ్బంది టీముగా ఏర్పడి ఇంటింటికి వెళ్లి వెరిఫికేషన్ చేస్తారని అక్రమంగా పింఛన్లు పొందే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. అధికారులు వెరిఫికేషన్ చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో మురికి కాలువలు శుభ్రం

విశాలాంధ్ర-బద్వేల్ : బద్వేలు ఆర్టీసీ బస్టాండ్ వెనుక వర్షానికి పొంగి పొర్లిన మురికి కాలువ లను స్థానిక ప్రజలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తనయుడు బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నాయకుడు రితీష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి మున్సిపల్ అధికారులు, బద్వేల్ పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మిత్తికాయల రమణ హుటాహుటిన మున్సిపల్ కమిషనర్ జెసిబి సాయంతో మురికి కాలువలను శుభ్రం చేసి, రోడ్డుపై మురికి వ్యర్థాలను తొలగించి పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయించారు. ఏళ్ల తరబడి ఉన్న సమస్యను పరిష్కరించడంతో స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

కడప రిమ్స్‌లో దివ్యాంగుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్

కడప జిజిహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. సురేశ్వర్ రెడ్డి

విశాలాంధ్ర-కడప : జిల్లా వ్యాప్తంగా ఉన్న దివ్యాంగులలో 3436 మంది దివ్యాంగులు కడప రిమ్స్ తో పాటు, ఇతర ఆసుపత్రులలో సర్టిఫికెట్లు పొందిన వారు కాకుండా ఇతర జిల్లాలకు వెళ్లి అక్కడ దివ్యాంగుల సర్టిఫికెట్లను తెచ్చుకున్న వారికి ఇప్పటికే నోటీసులు ఇచ్చామని ఈనెల 8వ తేదీ నుంచి వెరిఫికేషన్ చేస్తున్నామని కడప జిజిహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. సురేశ్వర్ రెడ్డి తెలియజేశారు. ఆర్థోపెడిక్,న్యూరాలజీ,ఆప్త మాలజీ, ఈ ఎన్ టీ, సైక్రియాట్రిక్, పెరాలసిస్ వారిలో ఎవరైనా సరే వెరిఫికేషన్ చేయించుకుంటే మంచిదన్నారు. అలాగే ప్రస్తుతం దివ్యాంగులుగా ఉన్నవారు, సర్టిఫికెట్లు తీసుకొని వారు... మీ సేవలో గాని, సచివాలయంలో గాని దరఖాస్తు చేసుకుని.. వారికి నిర్ణయించిన తేదీలలోకడప రిమ్స్ లో ప్రతి మంగళవారం, శుక్రవారం సర్టిఫికెట్లను పొందవచ్చు

అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థోపెడిక్ విభాగాధిపతి డాక్టర్.రామమనోహర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్.ఆనంద్, డాక్టర్స్, రిమ్స్ పరిపాలన విభాగం ఆఫీస్ సూపరింటెండెంట్ మేధర సుబ్బయ్య, జూనియర్ అసిస్టెంట్ శషికుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఫిర్యాదుపై స్పందించిన పంచాయతీరాజ్ శాఖ అధికార బృందం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాజుపాళెం మండలం టంగుటూరు గ్రామ ఎస్సీ, ఎస్టీ కాలనీ వాసులకు బురదతో నిండిన గుంతల రోడ్లను తొలగించి సిమెంట్ రోడ్డు తక్షణమే వేయించాలని కడప కలెక్టరేట్ 15వ తేదిన ప్రొద్దుటూరు

నియోజకవర్గ అభివృద్ధి వేదిక కన్వీనర్ గంజికుంట నాగరాజు ఆధ్వర్యంలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్పందించిన గ్రామ, మండల, డివిజనల్ పంచాయతీ రాజ్ శాఖ అధికార బృందం. ఈ సంధర్భంగా మంగళవారం నాడు పంచాయతీరాజ్ శాఖ డివిజనల్ అధికారి లక్ష్మినారాయణ రెడ్డి టంగుటూరు గ్రామంలోని ఎస్టీ, బీసీ కాలనీలను గ్రామ మండల అధికారులను పిలిపించి సందర్శిస్తూ..తక్షణమే సిమెంట్ రోడ్డు నిర్మాణంపై ఎస్టిమేషన్ వేయించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు చేపడుతూనే మీరు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సమస్యను ఖచ్చితంగా పరిష్కరిస్తామని, అందుకు తగు ప్రణాళికలను ఏర్పాటుచేయాలని, గ్రామ పంచాయతీ కార్యదర్శితో పాటు అసిస్టెంట్ ఇంజనీర్ గారికి సిఫారసులు జారీ చేశారు. రెండు, మూడురోజుల్లో నూతనంగా కొత్త ప్రణాళికలను ఏర్పాటుచేస్తామని ఖచ్చితంగా సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగరాజుతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు, స్టాప్ డయేరియాపై విధ్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని ఉర్దూ మున్సిపల్ హైస్కూల్‌లో సీజనల్ వ్యాధులు, స్టాప్ డయోరియాపై గురించి మున్సిపల్ కమీషనర్ రఘునాథ రెడ్డి విధ్యార్థులకు అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో డా.శివప్రసాద్ రెడ్డి, వైద్యాధికారి పూజిత, డిపిఎంఓ శివ శంకరయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, సూపర్‌వైజర్ జయమ్మ, ప్రధానోపాధ్యాయులు, శానిటరీ ఇన్స్‌పెక్టర్ నూర్ బాష, గోవిందరెడ్డి, పిడి శామ్యూల్, ప్రశాంత్, స్కూల్ ఉపాధ్యాయులు, మున్సిపల్, సచివాలయం, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధి సాధనలో పర్యావరణ సవాళ్లపై సదస్సు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రభుత్వ పురుషుల కళాశాలలో జంతు శాఖ శాస్త్ర శాఖ ఆధ్వర్యంలో ఒకరోజు అంతర్జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ జి రవీంద్రనాథ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. సుస్థిర అభివృద్ధిని సాధించడంలో పర్యావరణం ప్రాముఖ్యత అనే అంశాల పైన జులై 27 వ తేదీన నిర్వహిస్తున్నటువంటి ఈ అంతర్జాతీయ సదస్సులో వివిధ దేశాలకు చెందినటువంటి శాస్త్రవేత్తలు వారి యొక్క పరిశోధనలు అనుభవాల ద్వారా విద్యార్థులలో పర్యావరణం పట్ల అవగాహన కలిగించటం సులభతరం అవుతుందన్నారు. కార్యక్రమ ఆర్గనైజ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ పి.రవి శేఖర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు కళాశాలలో విద్యార్థులలో పర్యావరణం పట్ల అవగాహనతో పాటు బాధ్యతను పెంపొందించడానికి సహాయపడతాయని తెలియజేశారు. కన్వీనర్ డాక్టర్ వై సావిత్రి మాట్లాడుతూ సుస్థిరాభివృద్ధి యొక్క లక్ష్యాలను సాధించడంలో పర్యావరణం ఎంతో ప్రాముఖ్యమైనదని తెలియజేశారు.. ఈ సదస్సులో మిస్ మెరిచే నట్ వి డాట్ సీనియర్ సైన్స్ రీసెర్చ్ స్పెషలిస్ట్ ఫిలిప్పీన్స్, సముద్ర అసిడిఫికేషన్ లో నూతన విధి విధానాలు అనే అంశాలను గురించి వివరిస్తారు. ఎన్విరాన్మెంట్, క్లైమేట్ చేంజ్ అండ్ ఓసియానిక్ రీసర్చ్ డైరెక్టర్ జిష్ణు పునామలై(తైవాన్) జంతువులు, మానవ ఆరోగ్యం పైన పర్యావరణ కాలుష్యము అనే అంశాలని వివరిస్తారు. అలాగే షేక్ మన్సూర్ ఇస్మాయిల్ ఫ్యాకల్టీ ఆఫ్ ఫిషరీస్ అండ్ ఫుడ్ సైన్స్, మలేషియా యూనివర్సిటీవారు సాంప్రదాయ మూలిక పానీయల ఏవిధంగా మనిషి ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి అనే అంశాలను గురించి వివరిస్తారు.

అభివృద్ధి, సమస్యలపై దృష్టి పెట్టండి .. టీడీపీ నాయకురాలు శివకళ్యాణి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ చైర్మెన్‌గా ప్రొద్దుటూరు అభివృద్ధి, ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని టీడీపీ మహిళ నాయకురాలు భోగా శివకళ్యాణి పేర్కొన్నారు. మంగళవారం నెహ్రూ రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో భోగా శివకళ్యాణి మాట్లాడుతూ మున్సిపల్ చైర్మెన్‌గా ప్రజలు పదవి కట్టబెట్టింది ప్రొద్దుటూరు అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసమేనని ఆమె హితవు పలికారు. జగన్‌మోహన్ రెడ్డి, రాచమల్లు నాకు దేవుళ్లు అని పేర్కొన్న చైర్మెన్ వారి ఫోటోలు వారి ఇంట్లో పెట్టుకోవాలని సూచించారు. మున్సిపల్ చైర్మెన్ ఛాంబర్ ప్రజలకు సంబంధించినదని, ప్రజలు కట్టే పన్నులతో జీతాలు తీసుకుంటూ, కారులో తిరుగుతూ చైర్మెన్ ఛాంబర్ తన సొంత ఛాంబర్ అని పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. చైర్మెన్ ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డులో అనేక సమస్యలతో ప్రజలు సతమతం అవుతున్నారని ముందుగా ఆయా వార్డులో ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేష్‌కు పెద్దపీట..ఇది చంద్రబాబు ఘనతే

కడప జిల్లా పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి పి.మునిశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేష్‌కు పెద్దపీట వేశారని ఇది చంద్రబాబు ఘనతే అని కడప జిల్లా పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి పి.మునిశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సంధర్భంగా ఆయన చాపాడులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఏడాది బడ్జెట్‌లో ఆంధ్రప్రదేష్ పునర్ నిర్మాణానికి రూ.15,000కోట్లు, ఏపీ జీవనాడి పోలవరం ప్రాజెక్ట్‌కు అధిక నిధులు కేటాయింపు, వైజాగ్, చైన్నై పారిశ్రామిక కారిడార్ నిర్మాణానికి అధిక నిధులు కేటాయింపు. వెనుక బడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ, ప్రకాశం జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయించడం పట్ల ఆయన హర్శం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రగతిని అనుభవజ్ఞుడైన పాలకుడు అవసరాన్ని గుర్తించి ప్రజలు అద్భుతమైన రీతిలో పట్టం కట్టిప వైనం.. అందుకు ప్రతిఫలం నేడు మన రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్‌లో లభిస్తున్న ప్రాధాన్యతే తార్కాణం అని ఆయన పేర్కొన్నారు.

ఇంద్ర బడ్జెట్ పేద, మధ్య తరగతి కుటుంబాలకు భరోసా

జనసేన నాయకుడు మాదాసు మురలీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ పేద, మధ్య తరగతి కుటుంబాలకు భరోసా కల్పించేలా ఉందని జనసేన పార్టీ నాయకుడు మాదాసు మురలీ పేర్కొన్నారు. ఈ సంధర్భంగా ఆయన జనసేన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధికి దాదాపు 15వేల కోట్లు ప్రత్యేక సహాయం, పోలవరంకు కావలసిన నిధులు, వెనుకబడిపోయిన ప్రాంతాలైనటువంటి రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజి కింద నిధులు, కొప్పర్తి ఓర్వకల్లు పరిశ్రమ కేంద్రాలకు నీళ్లు, విద్యుత్ మరియు రోడ్ల అభివృద్ధికి నిధులు, విశాఖ-చెన్నై కారిడార్‌లో కొప్పర్తికి, వంటి ప్రత్యేక నిధులు కేటాయించారు అన్నారు. ఆంధ్రప్రదేష్ రాష్ట్ర అభివృద్ధి కొరకు గతంలో ఎన్నడూ లేని విధంగా నిధులు కేటాయించినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కృష్ణయ్య యాదవ్, భాస్కర్‌రెడ్డి, ప్రతాప్, లక్ష్మినారాయణ, కమాల్‌బాష పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై విద్యార్థులు అవగాహన

రాయచోటి మున్సిపల్ కమీషనర్ వాసుబాబు సూచన

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : డెంగ్యూ మలేరియా, డయేరియాపై విద్యార్థులకు అవగా హన కలిగి ఉండాలని మునిసిపల్ కమీషనర్ వాసుబాబు, డాక్టర్ సాయి కిర్తి మలేరియా సబ్ యూనిట్ అధికారి వై. ప్రసాద్ యాదవ్ తెలిపారు. డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాలు సందర్భంగా మంగళవారం రాయచోటి ఏపి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సీయల్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. హాస్టల్ పరిసర ప్రాంతాలలో నీటి నిలువలు పిచ్చి మొక్కలు లేకుండా చేసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నీటి నిల్వ ఉంచిన డ్రమ్ముల్లో, తొట్ల లో లార్వాలు ప్రబలకుండా నీటిని శుద్ధి చేసుకోవాలన్నారు. కాచిన వేడి నీటిని తాగాలన్నారు. జ్వరము, ఒళ్ళు నొప్పులు ఉన్నట్లు అనిపిస్తే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య సిబ్బందిని సంప్రదించాలన్నారు. కమిషనర్, వైద్య సిబ్బంది స్కూల్ పరిసరాలు పరిశీలించి బ్లీచింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లత, సబ్ యూనిట్ అధికారి ఎన్.జయరామయ్య, మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున, హెల్త్ సూపర్‌వైజర్ నూర్జహాన్, ఎ.యన్ యమ్ సలీమా, ఉపాధ్యాయులు, ఆశాలు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌ను కలిసిన మదనపల్లె నూతన సబ్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : మదనపల్లె సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన నూతన సబ్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్ మంగళవారం మదనపల్లె జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. అభివృద్ధిపరంగా చర్చించారు.

డెంగ్యూ జ్వరాలు రాకుండా జాగ్రత్తలు పాటించండి

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేలు మునిసిపాలిటీ పరిధిలోని వెంకటయ్య నగర్ లో ఒక డెంగ్యూ సస్పెక్టడ్ కేసు నమోదు కావడంతో వైద్యసిబ్బంది అప్రమత్తమయ్యింది. డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మల్లేష్ ఆధ్వర్యంలో హౌస్ టూ హౌస్ ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వంచారు. ఏఎల్ఓ ఆపరేషన్ చేయించి, డెంగ్యూ సస్పెక్టెడ్ కేసు గృహం మొదలుకొని, దాదాపు 100 గృహాలవరకు ఐఎస్ఆర్, ఫోకల్ స్ప్రేయింగ్ చేయించారు. అందరూ దోమలపట్ల అప్రమత్తంగా వుండాలని సూచించారు. ప్రతి ఒక్కరు దోమ తెరలు వాడాలని వ్యక్తిగత పరిశుభ్రత ఇంటిపరిసరాలు పరిశుభ్రత పాటించాలని తెలియచేశారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ కృష్ణ, శ్యానిటరీ ఇన్స్పెక్టర్, హెల్త్ ఎడ్యుకేటర్, బి.యంగయ్య, మునిసిపల్ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

అన్నమయ్య జిల్లా విద్యాధికారి శివప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి యు.శివప్రసాద్ రెడ్డి సూచించారు. శిక్ష సప్తహ్‌లో భాగంగా మంగళవారం గాలివీడు మండలకేంద్రం లోని గేటు ఉర్దూస్కూల్ ,బాలుర ఉన్నత పాఠశాల,కస్తూరిభా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై అకాడమీ విద్యాప్రణాళికలపై తగు సలహాలు,సూచనలు చేశారు. అంతేగాక బాలుర ఉన్నత పాఠశాలలో ఈ ఏడు ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్ లు,బ్యాగ్ తో కూడిన కిట్‌ను అందజేస్తామన్నారు.గుర్రాలమిట్ట వద్దగల కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశమైన ఆయన విద్యార్థులు ఆరోగ్యం దృష్ట్యా సీజనల్ వ్యాధులు, డయేరియాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. బాలికల పట్ల మరుగుదొడ్ల పనితీరు,మౌళిక సదుపాయాలు,తదితర విషయాలపై పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారులు పిల్లి నాగరాజు,శ్రీనువాసులు పాల్గొన్నారు.

29న రామాపురం మండల మీట్

విశాలాంధ్ర-రామాపురం: ఈనెల 29న మండల సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షురాలు గడికోట విజయలక్ష్మి అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో ప్రభాకర్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణా, క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో పలు సమస్యలపై సమావేశం ఉంటుందని ఈ సమావేశానికి అన్ని శాఖల మండల అధికారులు గ్రామ స్థాయి అధికారులు అందరూ ఆయా శాఖల వారీగా నివేదికలను తీసుకురావాలని ఆయన కోరారు.

వైస్సార్ ప్రభుత్వంలోనే హత్యలు, భూ కబ్జాలు

టీడీపీలో ప్రజలకు శాంతి, పరిశ్రమల స్థాపనకు సీఎం కృషి

టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైస్సార్ ప్రభుత్వం లోనే హత్యారాజకీయాలు,అక్రమ ఇసుక, ఖనిజా సంపద, భూ దందాలు, భూకబ్జాలు జరిగాయని టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ అన్నారు. ఈ సందర్భంగా మన్నూర్ అక్బర్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిపాలన మీద విసికి వేసారి చంద్రబాబు నాయుడు నాయకత్వం కావాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ లు కోరుకున్నారని దాని ఫలితమే 164 సీట్లని ఇక ప్రజలను మభ్యపెట్టలేరన్నారు. హెూమ్ మినిస్టర్ వివరణ ప్రకారం ప్రస్తుతం నాలుగు రాజకీయ హత్యలు జరిగితే వాటిలో మూడు వైసీపీ వారు టీడీపీ కార్యకర్తలను హత్య చేశారని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం, చంద్రబాబు నాయుడు నేరాలను, హత్యలు చేసే వారిపైన కఠినంగా ఉండాలని పోలీస్ లకి అదేశించారని తెలిపారు. శాంతి భద్రతల విషయంలో టీడీపీ ప్రభుత్వంలో ఎప్పుడు అదుపులో ఉంటాయన్నారు. పోలీసులకు ఉద్యోగం పరంగా స్వేచ్ఛ ఉంటుందని స్పష్టం చేశారు. అసెంబ్లీలో ప్రజా సమస్యల పైన ఛర్చించాల్సింది పోయి ప్లకార్డులతో కాలయాపని తప్పు ప్రయోజనం లేదని, రాజకీయ హత్యలమీద ఆధారాలుంటే చుపియ్యాలని జగన్ మోహన్ రెడ్డి ని కోరారు. గవర్నర్ ప్రసంగంలో వైసీపీ ప్రభుత్వం లో ప్రజా వేదిక కూల్చిన దగ్గర నుండి హత్యలు, దాడులు, కబ్జాలు, ఖనిజ సంపద దోపిడీ పైన ప్రసంగించారని యింత కన్నా దౌర్భాగ్యం ఉందాని వైసీపీ ని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు అభివృద్ధి సంక్షేమ చేయాలని అనునిత్యం కష్టపడుతున్నారు. యువత ఉద్యోగ కల్పనకు పరిశ్రమల స్థాపనకు రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం కు కృషి చేస్తున్నారు. యువత వ్యక్తిగత దాడులు హత్యలకు పోయి ప్రాణాలు తీసుకొని కుటుంబంకు అన్యాయం చేయకుండా పోలీస్, ప్రభుత్వం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని యువతను కోరారు.

విద్యారి దశ నుండి నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : విద్యార్థిదశ నుండి ఎన్నికల ఎంపిక విధానంలో నాయకత్వ లక్షణాలుఅలవర్చుకోవాలని నారాయణ స్కూల్స్ ఏ జి ఎం చిన్నకేశవరాజు అన్నారు. మంగళవారం కడప నగరంలోని రాజారెడ్డి వీధిలోని నారాయణ పాఠశాల్లో విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియ ఎంపిక విధానం పదవుల అప్పగింతలపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. నారాయణ స్కూల్స్ ఏజిఎం చిన్న కేశవ రాజు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండీ విద్యార్థులు చదువుతో పాటు నాయకత్వ లక్ష్యణాలు ను అలవరచ్చు కోవాలన్నారు. ఎంతో ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమం లో ఎంపిక అయినా విద్యార్థులకు బ్యాడ్జ్ ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ చంద్రశేఖర్,మరియు సంతోష్, వినోద్, ఏఓ హేమంత్, ఏడి, వైస్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ బృందం, ఎంపిక అయినా విద్యార్థులను అభినందనలు తెలిపారు.

కడపలో గంజాయిపై మెరుపు దాడులు నిర్వహించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడపలో విపరీతంగా ఉన్న గంజాయి పై మెరుపు దాడులు చేయాలని కడప జిల్లా ఎస్పీకి శ్రీనివాస రెడ్డి తెలిపారు. కడపలో వైసిపి ముఖ్య నేతల అండదదలతో గంజాయి విపరీతంగా పెరిగిందన్నారు. ఎంతటి వారైనా సరే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొని సమాజాన్ని కాపాడవల్సిందిగా ఎస్పీకి విజ్ఞప్తి చేశారు.విచ్చలవిడిగా గంజాయి బారిన పడి వందలాది కుటుంబాల జీవితాలు నాశనం అయ్యాయన్నారు. గంజాయి ఫేడరర్లు గంజాయిని తీసుకొచ్చి కడప కేంద్రంగా నగరంలోని యువతను సర్వనాశనం చేస్తున్నారు. యువత భవిష్యత్ అంధకారంలోకి వెళ్లిందన్నారు. ఇటీవల సంఘటనలో కొన్ని చోట్ల గంజాయి మత్తులో ఒకిరిని ఒకరు కత్తి పొట్లకు గురికావడం కూడా చూసామన్నారు. పాతబస్తీ,2 టౌన్ పిఎస్ లిమిట్స్‌లో గంజాయి ఏరులై పారుతుందన్నారు.

నీటి సమస్యను పర్యవేక్షించిన అధికారయంత్రాంగం

విశాలాంధ్ర - వీరబల్లి : వీరబల్లిమండలం గురప్ప గారిపల్లి గ్రామం కొత్తవడ్డి పల్లికు ఈదినం ఎంపీడీఓ రామచంద్రా రెడ్డి ఆర్ డబ్ల్యుఎస్ డీఈ నాగేశ్వరరావు ఆర్‌డబ్లుఎస్ జేఈ కృష్ణయ్యలు కొత్తవడ్డిపల్లిలో పర్యటించి సమస్యను తెలుసుకొనే ప్రయత్నం చేశారు. గ్రామంలో ఒక వీధిలో 15గెట్ వాళ్ళు పెట్టుకున్నారు. ఒకయింటికి నీరు వస్తే ఇంకొకయింటికి నీరు రావడంలేదు. ఈ కారణంగా ఎవరికీవారు గేటువాళ్ళు పెట్టుకోవడం మోటార్‌లు వేసుకోవడం ఎవరికీ వారే యమునా తీరే అన్నట్లు కొత్తవడ్డి పల్లి నీటి పరిస్థితి ఉన్నది సోమవారం కలెక్టర్ దృష్టికి ప్రజలే తీసుకెళ్లారు. సమస్య పై స్పందించిన కలెక్టర్ వెంటనే క్రిందిస్తాయి అధికారులను గ్రామానికి వెళ్లాని ఆదేశించారు.ఐకమత్యంతో సమస్యను అదిగమిద్దాం అనుకోవడం లేదు. ఓవర్ హెడ్ ట్యాంక్‌కు పోయె పైపులైనుకు ఎక్కడికక్కడ బొక్కలు పెట్టుకున్నారు.దీంతో విసిగిపోయిన సిబ్బంది రేపు ఎవరైతే పైపుకు బొక్కలువేశారో వారు, వీధికి ఇద్దరు చొప్పున స్టేషన్‌కు వస్తే సమస్యకు పరిస్కారం చూపుతామనిచెప్పి అక్కడనుండి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ మల్లికా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడే జమ్మలమడుగులో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు పట్టణంలోని పాత బస్టాండ్ ఆవరణంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని దాతలు ముందుకు వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని యువ బ్లడ్ డోనర్స్ ఆర్గనైజేషన్ సంస్థ అధ్యక్ష కార్యదర్శులు గురుప్రసాద్, సురేంద్ర లు పేర్కొన్నారు. నెహ్రు యువజన కేంద్రం సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేస్తున్నామని తెలిపారు. ఎప్పుడైనా ఎవరికైనా రక్తం అవసరం అయినప్పుడు ఫోన్ నంబర్ల ద్వారా 8886898483,9100995538 తెలుపాలని అధ్యక్ష కార్యదర్శులు కోరారు.

తమిళనాడు రాష్ట్రానికి చెందిన హీరన్ చైన్ స్నాట్చింగ్ గ్యాంగ్ అరెస్ట్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:తమిళనాడు రాష్టంకు చెందినా హీరన్ చైన్ స్నాట్చింగ్ గ్యాంగ్‌ను అరెస్ట్ చేసినట్లు అర్బన్ సీఐ చంద్రశేఖర్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సీఐ చంద్రశేఖర్ పర్యవేక్షణలో రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ ఎస్సై భక్తవత్సలం వారిని అరెస్టు చేశారు. సీఐ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.. ఈ నెల 6వ తేది రాత్రి రాయచోటి టౌన్, కొత్తపేట రోడ్డు, హనుమాన్ జంక్షన్ వద్ద బాగ్యలక్ష్మి అనే మహిళా వాకింగ్ వెళ్లి వేస్తూ ఉండగా ఇద్దరు వ్యక్తులు మోటార్ సైకిల్ లో వచ్చి సదరు మహిళా మేడలో నుండి బొట్టు చైను స్నాట్చింగ్ చేసారన్నారు. ఆమె ఫిర్యాదు మేరకు వారిపై ఆరా తీయగా ఈ నెల 22వ తేది తమిళనాడు రాష్టం కు చెందినా హీరన్ చైన్ స్నాట్చింగ్ గ్యాంగ్ అయిన యూనస్ హుస్సేన్ రాయత్ అలీ, హంస యూనస్‌లను అరెస్ట్ చేసి విచారించగా వారు పుంగనూర్ మరియు రాయచోటి టౌన్ యందు చైన్ స్నాట్చింగ్ చేసినట్లు ఒప్పుకొన్నారని, వారి వద్ద నుండి సుమారు 45 గ్రాముల బంగారు చైన్ రికవరీ చేసి మరియు నేరం కు ఉపయోగించి పల్సర్ మోటార్ సైకిల్ సీజ్ చేయడమైనదని వారు తెలిపారు.

వైభవంగా దుర్గమ్మ ఊరేగింపు

విశాలాంధ్ర-రామసముద్రం: స్థానిక బీసీ కాలనీలో వెలసిన శ్రీ దుర్గాలమ్మ ఊరేగింపు మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది అమ్మవారిని ఆలయ అర్చకులు అనిల్ కుమార్ శ్రీనివాసులు ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు పురవీధులలో అమ్మవారిని ఊరేగించారు భక్తులు తమ మొక్కలను తీర్చుకున్నారు

ఆధార్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోండి: ఎంపీడీఓ

విశాలాంధ్ర-పీలేరు : ఆధార్ క్యాంప్ లను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ దేవేంద్ర రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు పట్టణంలోని కోటపల్లి రోడ్డు సచివాలయం(పీలేరు-3)నందు నేటి నుండి 27 వరకు ఆధార్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.పట్టణ ప్రజలకి క్రొత్త ఆధార్ కార్డు ,బయో మెట్రిక్ అప్డేట్,డాక్యుమెంట్ అప్డేట్,ఫోన్ నెంబర్ లింక్,ఆధార్ అడ్రస్ చేంజ్ మొదలైనవి చేయడం జరుగుతుందని తెలిపారు. వాటిని సంబంధిత ధ్రువపత్రాలు వెంటబెట్టుకొని వచ్చి ఆధార్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పీలేరులో ప్రారంభమైన కుక్కల పట్టివేత కార్యక్రమం

విశాలాంధ్ర- పీలేరు :-పీలేరు పట్టణ వాసులను వేధిస్తున్న కుక్కల బెడద త్వరలో తప్పనుంది. ఇబ్బుడిముబ్బుడిగా పెరిగిపోయిన వాటిని బంధించేందుకు మంగళవారం నుంచి గ్రామ పంచాయతీ అధికారులు ఏర్పాటు చేసిన షికారీలు రంగంలోకి దిగారు. . కుక్కల బెడదపై స్పందించిన పంచాయతీ కార్యదర్శి గురుమోహన్, తిరుపతిలోని షికారీలను సంప్రదించి వరంగళవారం నుంచి వారిని పనిలోకి దించారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం ఒక్కరోజునే వారు 40 కుక్కలను బంధించారు. మరో వారం రోజులపాటు వాటిని బంధించే కార్యక్రమం నిర్వహించనున్నట్లు కార్యదర్శి వెల్లడించారు. గతంలో ఒక్కో కుక్కను పట్టినందుకు షికారీలకు రూ.450లు చెల్లించేవారని, ప్రస్తుతం దానిని రూ.230లకు కుదించామని ఆయన తెలిపారు.

హెూం మంత్రిని కలిసిన పీలేరు మహిళా టీడీపీ నేత

విశాలాంధ్ర-పీలేరు : పీలేరుకు చెందిన టీడీపీ మహిళా టీడీపీ నేత పుష్పావరద మంగళవారం రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితను కలిశారు. రాష్ట్రాన్ని వేధిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమేసేందుకు తన కుమారుడు చైతన్య, రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించేందుకు తన కుమార్తె రోహిణీ రాయ్ రూపొందించిన ప్రణాళికలను హెూం మంత్రికి అందజేసినట్లు పుష్పావరద తెలిపారు.తాము అందించిన ప్రాజెక్టులపై ఆమె ఆసక్తి కనబరిచారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలుతీసుకోనున్నట్లు హెూం మంత్రి తెలిపారని పుష్పా తెలిపారు.

రికార్డుల పరిశీలన

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లిలోని భవితా కేంద్రంలోని రికార్డలను మంగళవారం సమగ్ర శిక్ష ట్రైనింగ్ అండ్ ప్రోగ్రాం ఆఫీసర్ కల్పన రికార్డులను పరిశీలించారు. ఆమె ఆకస్మికంగా భవితా కేంద్రాన్ని సందర్శించారు. పాఠశాలలోని రికార్డ్స్ మొత్తం తనిఖీ చేయడం జరిగింది. అదేవిధంగా పిల్లల తోటి ఇంటరాక్షన్ అవ్వడం జరిగింది. టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ని కేంద్రంలోని రికార్డులు అన్నీ కూడా పరిశీలించడం జరిగింది. వేంపల్లి భవిత కేంద్రం నందు చిన్నారులు చక్కగా ఉన్నారని తెలియజేశారు. అదేవిధంగా కోఆర్డినేటర్ కేశవరెడ్డి అసిస్టెంట్ కోఆర్డినేటర్ రమణమూర్తి, ఎంఈఓ 1 జాఫర్ సాదిక్, ఎంఈఓ 2 స్టాలిన్ ఐజాక్ భవిత కేంద్రాన్ని సందర్శించారు.

పంచాయతీలలో పారిశుద్ధ్యంపై దృష్టి సారించండి

జిల్లా పంచాయతీ అధికారిణి ధనలక్ష్మీ

విశాలాంధ్ర-మదనపల్లె:- పంచాయతీలలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నమయ్య జిల్లా పంచాయతీ అధికారిణి ఎం.ధనలక్ష్మీ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా పంచాయతీలలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆమె పరిశీలిస్తున్నారు.ఇందులో భాగంగా మంగళవారం మదనపల్లె మండలం, కొండామర్రిపల్లి పంచాయతీని సందర్శించారు.ఈ సందర్భంగా డిపిఓ ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణంలో మార్పులు, వర్షాకాలం ప్రారంభం కావడంతో దోమలు వృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. పారిశుధ్యం లోపిస్తే డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, డయేరియా వంటి వ్యాధులు విజృంభించే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని పంచాయతీలలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు కృషి చేయాలన్నారు.అదేవిధంగా దోమల నివారణ మందులను తరచూ పిచికారి చేయాలని ఆదేశించారు. పంచాయతీలలో మెరుగైన పారిశుధ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. విధులు పట్ల నిర్లక్ష్యం వహించరాదని,నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు.అనంతరం పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి, అందులో రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చుడా' అనమతి లేనిదే అప్రూవల్ చేయం

విశాలాంధ్ర- పీలేరు : చిత్తూరు అర్బన్ అభివృద్ధి అథారిటీ(చుడా) ఆమోదం లేని లే-ఔట్లలో వేసిన ప్లాట్లకు పంచాయతీలో ఇంటి ప్లాన్ అప్రూవల్ చేయడం మానివేస్తున్నట్లు పీలేరు పంచాయతీకార్యదర్శి గురుమోహన్ మంగళవారం తెలిపారు. పీలేరు పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. తాము ఫైనల్ లేఔట్ ప్లాన్ ఆమోదించని లేఔట్లు, వాటి సర్వే నెంబర్లను ఇటీవల తమ కార్యాలయానికి అందజేసిందని, ఆయా సర్వే నెంబర్లలోని ఇళ్లకు ప్లాన్ అప్రూవల్ చేయబోమని ఆయన స్పష్టం చేశారు. 'చుడా' తమకు అందించిన సర్వే నెంబర్లను కార్యాలయంలోని నోటీసు బోర్డులో బహిర్గతం చేశామని, కొత్తగా ఇంటి ప్లాన్ అప్రూవల్ కోసం వచ్చే వారు నోటీసు బోర్డులోని సర్వే నెంబర్లతో తమ సర్వే నెంబర్లు సరిపోల్చుకోవాలన్నారు. 'చుడా' అనమతి లేనిదే తాము ఇంటి ప్లాన్ అప్రూవల్ చేయడం కుదరదన్నారు. అదే విధంగా పట్టణ పరిధిలోని అక్రమ నిర్మాణాలు, ఆక్రమ తాగునీటి కొళాయిలు గుర్తించేందుకు బుధవారం నుంచి ఐదుప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. తమకు నిర్దేశించిన ప్రాంతాలలో ఆ ఐదు బృందాల సభ్యులు వచ్చే వారం రోజులపాటు పర్యటించి పంచాయతీలో ప్లాన్ అప్రూవల్ లేని

ఇళ్లు, అక్రమ నీటి కొళాయిలను గుర్తిస్తాయన్నారు. బృందాలు గుర్తించిన వాటికి అలస్య రుసుము చెల్లించి క్రమబద్ధీకరించుకునే అవకాశం కల్పిస్తామన్నారు. ఆలోపు ప్రజలే స్వచ్ఛందంగా తమభవనాలు, కొళాయిలకు పంచాయతీకి చెల్లించాల్సిన రుసుములు చెల్లించవచ్చునన్నారు. అదే విధంగా పంచాయతీలో పేరుకుపోయిన ఇంటి, నీటి పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించామని,ఇప్పటికే బిల్ కలెక్టర్లకు రోజువారీ లక్ష్యాలు నిర్దేశించి వసూళ్లను వేగవంతం చేశామన్నారు. త్వరలో రానున్న వినాయక చవితి పండుగ నేపథ్యంలో పట్టణంలో పీవోపీతో తయారు చేసిన వినాయకఃగ్రహాలపై నిషేధం విధించామని, ప్రజలు మట్టితో చేసిన వినాయక ప్రతిమలనే వినియోగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కలెక్టర్‌ను కలిసిన మదనపల్లె నూతన సబ్ కలెక్టర్

విశాలాంధ్ర-మదనపల్లె:- మదనపల్లె సబ్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన నూతన సబ్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్ మంగళవారం మదనపల్లె జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

కాలిపోయాయా? కాల్చేశారా?

రికార్డుల దగ్ధంపై సిబిఐ విచారణకు ఆదేశించాలి

విశాలాంధ్ర-పీలేరు :-పీలేరు మండల కేంద్ర మాలమహానాడు కార్యాలయంలో మండల ఉపాధ్యక్షులు బద్దె భానుప్రకాష్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈనెల 21వ తేదీ ఆదివారం నాడు అర్ధరాత్రి 11:22 గంటల సమయంలో అసైన్డ్ 22- కోర్ట్ కేసుల ఫైల్స్, భూముల రీ సర్వే ఫైల్స్ దగ్ధం కావడంపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించి, రికార్డులు కాలిపోయాయా? కాల్చేశారా? అన్న విషయం తేటతెల్లం చేయాలని మాలమహానాడు నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ మాల, మాట్లాడుతూ జిల్లాలో మదనపల్లి రెవెన్యూ డివిజనల్ కార్యాలయాల పరిధిలో గత ఐదేళ్ల కాలంలో వెల కోట్ల విలువైనప్రభుత్వ భూములను కాజేశారని ప్రభుత్వం జిల్లాలోని భూ బాగోతాలను వెలికి తీసేందుకు ఐఏఎస్ అధికారిని మదనపల్లి సబ్ - కలెక్టర్ ని నియమించింది ఈ నేపథ్యంలో మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో రికార్డులు దగ్ధం కావడంపై వారు తీవ్రంగా స్పందించారు అగ్నిప్రమాదం తీరు పలు అనుమానాలకు తావిస్తోందని చెప్పారు ఆదివారం రాత్రి 10:30 వరకు కార్యాలయంలో ఉద్యోగి గౌతమ్ తేజ ఉన్నట్లు గుర్తింపు ఆదివారం ప్రభుత్వ ఉద్యోగి కార్యాలయంలో ఉండడంపై అనుమానం వ్యక్తం చేశారు గతంలో పెద్ద ఎత్తున భూ కబ్జాలు జరిగిన మాట నిజమేనని, భూ కబ్జాలు - రికార్డుల మార్పిడిపై ప్రభుత్వం స్వేతపత్రం కూడా విడుదల చేసిన నేపథ్యంలో రికార్డులు దగ్ధం కావడం వెనుక కుట్ర కోణమే కనిపిస్తోందని చెప్పారు కొత్త సబ్ కలెక్టర్ బాధ్యతలు తీసుకుంటున్న నేపథ్యంలో ఆదివారం రాత్రే సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్నిప్రమాదం సంబవించడం, రికార్డులు కాలిపోవడం చూస్తుంటే, దీని వెనుక పెద్ద కుట్రే దాగి ఉన్నట్లు తెలుస్తోందని చెప్పారు.ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి, కుట్ర కోణం ఉన్నట్లు నిర్ధారణ అయితే, దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. మాలమహానాడు రాయలసీమ జిల్లాల కార్యదర్శి నగరిమడుగు సుభాష్ మాట్లాడుతూ పీలేరు మండలంలో గత ప్రభుత్వంలో ఐదేళ్ల కాలంలో వందల కోట్ల ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైన నేపథ్యంలో మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సంఘటన పీలేరు రెవెన్యూ కార్యాలయంలో కూడా జరిగే అవకాశాలు ఉన్నట్లు ఆయన అనుమానం వ్యక్తం చేశారు కావున జిల్లా యంత్రాంగం ఈ సంఘటన దృష్టిలో పెట్టుకొని జిల్లాలోని అన్ని రెవిన్యూ కార్యాలయాలను సి. సి.టి.వి.కెమెరాల పర్యవేక్షణలో ఉంచి భద్రత పటిష్టం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాలమహానాడు అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున, సీనియర్ నాయకులు కె. గట్టప్ప, మండల కార్యవర్గ సభ్యులు తుమ్మల చంద్ర, తుమ్మల రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్‌ను కలిసిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడును రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

ఆధార్ స్పెషల్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి:ఎంపిడివో

విశాలాంధ్ర-మదనపల్లె: - మదనపల్లె మండలం నందు ఈ నెల 23వ తేది నుండి 27 వరకు స్పెషల్ ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ భాను ప్రసాద్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా మంగళవారం మండలంలోని కోళ్లబైలు పంచాయతీ సచివాలయం పరిధిలో ఇందిరమ్మ కాలనీ మండల పరిషత్ స్కూల్ నందు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ క్యాంపులో స్కూల్ విద్యార్థులకు బయోమెట్రిక్ అప్‌డేట్స్ తీసుకోవడం జరిగిందన్నారు.అలాగే ప్రజలు అడ్రస్ ఇతర మార్పులు చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భాను ప్రసాద్, స్కూల్ టీచర్లు, డిజిటల్ అసిస్టెంట్ నవీన్, మహిళా పోలీసు లావణ్య, ప్రజలు పాల్గొన్నారు.

కడప కార్పొరేషన్ లో ఫైల్స్ కనబడలేదు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరపాలక సంస్థలో దాదాపు 770 ఫైల్ కనబడలేదని కాంట్రాక్టర్. ఎద్దుల రవి అన్నారు. మంగళవారం కడప నగరంలోని వైయస్సార్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. నిన్న రాత్రి ఒక కాంట్రాక్ట్ ఉద్యోగిని పట్టుకొని నగరపాలక ఇంజనీరింగ్ సిబ్బంది తిట్టారని తెలిపారు. నగరపాలక సంస్థలోని అన్ని సెక్షన్లకు సంబంధించిన ఫైల్స్ కనపడకపోవడం దారుణం అన్నారు. ఫైల్ మాయంపై ఎమ్మెల్యే మాధవి రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఇన్ఫర్మేషన్ యాక్ట్ ద్వారా పూర్తి వివరాలు సేకరిస్తానని తెలిపారు. కడప నగరపాలక సంస్థలో భారీ ఎత్తున కోట్ల రూపాయలు దుర్వినియోగం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

పారిశుద్ధ్య పక్షోత్సవాలు

విశాలాంధ్ర-రామసముద్రం: జులై 22 నుంచి ఆగస్టు నెల 5వ తేదీ వరకు రామ సముద్రం మండలంలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు దిలీప్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మంగళవారం మాట్లాడుతూ కాలువలు శుభ్రపరచుట, ట్యాంక్ క్లీనింగ్ చేసి బ్లీచింగ్ కలుపుట ,పైప్ లైన్ల లీకేజీ రిపేర్ చేయుట , తదితర పారిశుద్ధ్య కార్యక్రమాలను మండలంలో పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ పక్షోత్సవాల్లో అన్ని గ్రామపంచాయతీలు ప్రతిరోజు పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టి డయేరియా ,మలేరియా , డెంగ్యూ వంటి రోగాలు రాకుండా ప్రజలందరూ శ్రద్ధ వహించాలని , నీటిని వేడిచేసి చల్లార్చి తాగాలని, దోమతెరలు వాడాలని ఇంటి చుట్టుపక్కల శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు విద్యావతి మునసమి నాయక్ భాను మూర్తి రెడ్డి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ వర్కర్స్ రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర-మదనపల్లె: ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమావిళ్ళ సుబ్బారాయుడు బుధవారం, గురువారం రెండు రోజులు పాటు తంబళ్ళపల్లి నియోజకవర్గం హార్సిలీ హిల్స్ లో జరగనున్న ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ ను విజయవంతం చేద్దామని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమావిళ్ళ సుబ్బారాయుడు తెలిపారు .మంగళవారం స్థానిక సంతగేటు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా పోరుమావిళ్ళ సుబ్బారాయుడు మాట్లాడుతూ గత సమ్మె కాలం సందర్భంగా 1000 రూపాయలు కానుక, 17 రోజుల సమ్మె కాలం జీతం, ఇంజినీరింగ్ కార్మికులకు పారిశుద్ధ్య కార్మికులతో పాటు సమానంగా జీతభత్యాలు చెల్లించాలని కోరారు .పార్కులలో పనిచేసే కార్మికులకు జీవో ఎంఎస్ నెంబర్ 36 ప్రకారం జీతాలు, కోవిడ్ లో నియమించిన కార్మికులకు ఉద్యోగ భద్రత ఆప్కాస్ లో చేర్చి మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్న విధంగా జీతాలు చెల్లించాలని కోరారు .మున్సిపల్ ఉద్యోగులకు సంబంధించిన సరెండర్ లీవ్స్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఆ విధంగా అసెంబ్లీ సమావేశాల్లో చర్చలు జరిపి హామీల అమలుకు కృషి చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేష్ గౌడ్,ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్, నాగరాజు, పృథ్వీ రాజ్, నరసింహులు,శేఖర తదితరులు పాల్గొన్నారు.

ఆడ బిడ్డను కాపాడుకుందాం...చదివించుకొందాం - దేవశిరోమణి

విశాలాంధ్ర-రాయచోటి: ఆడ బిడ్డను కాపాడుకుందాం. చదివించుకొందాం అని దేవ శిరోమణి అన్నారు. రాయచోటి పట్టణం కేజీబీవీ స్కూల్ నందు దేవ శిరోమణి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో ఆడ మగ ఇద్దరు సమానం, అలాంటిది ఆడ పిల్ల ను నిర్లక్ష్యం చేసి, చంపుకుంటూ వెళితే సమాజం అమ్మ లేని అనాధ అవుతుంది, ఆడ పిల్లలకు సరైన ఆరోగ్యం, చదువు, అవకాశం కల్పించిన ఆడ బిడ్డ కూడ అన్నింటిలో మంచిగా రాణిస్తుందని అన్నారు. ఆడ బిడ్డకు 18సంవత్సరాలు నిండిన తరువాతనే వివాహం, 21 సంవత్సరాలు తరువాత నే సంతానం మంచిది, చిన్న తనంలో వివాహం వలన శారీరకంగా, మానసికంగా ఇబ్బంది కలుగుతుంది అని అన్నారు. పారామెడికల్ ఆఫీసర్ రవికుమార్‌నాయక్ మాట్లాడుతు కుష్ఠు వ్యాధి వ్యాపించే విధానం, లక్షణాలు, చికిత్స పూర్తిగా ఉచితంగా అన్ని ప్రభుత్వఆసుపత్రుల నందు లభిస్తుంది, ఇది చికిత్సతీసుకొన్న పూర్తిగా నయం చేసుకోవచ్చును అని వివరించారు. హెల్త్ ఎడ్యుకేటర్ ఉషారాణి మాట్లాడుతు సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తం గా ఉండాలని, కాచి చల్లారించిన నీరును తాగాలి, చేతులు భోజనాలు ముందు, మరుగుదొడ్ల ఉపయోగం తరువాత పరిశుభ్రత పాటించాలి, ఆహారంపై మూతలు పెట్టాలి, బయట ఆహారం తినకూడదు, తాజా ఆహారం తీసుకోవాలి, దోమలు పుట్టకుండా, దోమలు కుట్టకుండా చర్యలు తీసుకోవాలి అని అన్నారు. అనంతరం విద్యార్థినులకు కుష్ఠ మచ్చలు కొరకు ఎఎన్ఎం, ఆశ కార్యకర్తలు ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్, ఇతర అధ్యాపకులు, ఆరోగ్య కార్యకర్త విశ్వనాథ్ రెడ్డి, ఆరోగ్య కార్యకర్త, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాలను పూర్తిగా నివారించాలి

విశాలాంధ్ర-వేంపల్లి: విద్యుత్ అంతరాయాలను పూర్తిగా నివారించాలని ఉమ్మడి కడప జిల్లా విద్యుత్‌శాఖ సూపరిండెంటు ఇంజనీర్ ఎన్ రమణ పేర్కొన్నారు. తొండురు మండలంలోని 33/11 కె.వి మల్లెల సబ్‌స్టేషన్, తొండురు తదితర ప్రాంతాలలోని ట్రాన్స్ఫార్మర్లను, లైన్లను క్షేత్రస్థాయిలో స్వయంగా తిరిగి పరిశీలించి అధికారులకు తగు సూచనలు తెలియజేశారు. ఆ తర్వాత తొండురు, సింహాద్రిపురం మండలాల అధికారులు మరియు సిబ్బందితో తొండురు లోని కరెంట్ ఆఫీసులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సహకారం లేనిదే విద్యుత్ ప్రమాదాలు నివారించలేమన్నారు. అధిక శాతం విద్యుత్ ప్రమాదాలు నిర్లక్ష్యంతోనే సంభవిస్తున్నాయని, అప్రమత్తతతో ప్రమాదాలు నివారించాలని తెలియజేశారు. లైన్ల లో తిరిగి సమస్యలను గుర్తించి ముందస్తు మరమ్మత్తులు చేసి అంతరాయాలను అరికట్టి నిరంతర నాణ్యమైన విద్యుత్ అందించాలని ఆదేశించారు. లో వోల్టేజి సమస్యలు తలెత్తకుండా అవసరమైనన్ని కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.వినియోగదారులతో వాట్సప్ గ్రూపులను ఏర్పాటు చేసి వారి విద్యుత్ సమస్యలను పరిష్కరించి సంస్థపై వారి సంతృప్తికర స్థాయిని పెంచే విధంగా ప్రతి ఉద్యోగి విద్యుత్ సేవలు అందించాలని ఆదేశించారు సమావేశంలో పులివెందుల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు, పులివెందుల డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జయసుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ రెడ్డి, సుబ్రమణ్యం సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన భాగవత సప్తాహం

విశాలాంధ్ర-వేంపల్లి: లింగాల మండలం వెలిదండ్ల పంచాయతీ పరిధిలోని దేవరకోనలో వెలసిన శ్రీవరదరాజస్వామి ఆలయంలో చేపట్టిన భాగవత సప్తాహం ముంగళవారం ముగిసింది. వారం రోజుల పాటు ఇక్కడ భాగవత పఠనం గావించారు. ఇలాంటి కార్యక్రమాలకు విచ్చేసి వినడం ద్వారా పుణ్యం, మోక్షం లభిస్తుందన్నారు. అలాగే లోక కల్యాణం కోసం భాగవత పఠనం, రామాయణ పఠనం చేస్తామన్నారు. మనిషి పుట్టుక నుంచి చావు వరకు బతుకుదెరువు గురించి భగవద్గీతలో తాత్విక సందేశం వినిపించారన్నారు. మనిషి జీవనం, జీవిత లక్ష్యం వంటి జీవన విధానాలను కూడా భగవద్గీతలో క్షుణ్ణంగా వివరించారు. భాగవత పఠనం చివరిరోజు పురస్కరించుకుని ఆలయ ప్రదక్షిణం చేశారు.

రేపు దేవరకోనలో భగవద్గీత పారాయణం

లింగాల మండలం వెలిదండ్ల పంచాయతీ పరిధిలోని దేవరకోనలో వెలసిన శ్రీ వరదరాజ స్వామి ఆలయంలో గురువారం భగవద్గీత పారాయణం పఠనం కావిస్తున్నట్లు పులివెందుల రక్తసమాజ నిర్వాహకులు తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ చాతుర్మాస వ్రత సందర్భంగా కీర్తిశేషులు చిన్నపరెడ్డి సంజీవరెడ్డి కైవల్య ప్రాప్తి పురస్కరించుకుని మండల ఆరాధన కార్యక్రమం శ్రీ దత్త మునేంద్ర స్వాముల వారి ఆధ్వర్యంలో గురువారం ఉదయం భగవద్గీత పారాయణంతో పాటు భాగవత పండితులచే ఆధ్యాత్మిక ప్రవచనములు ప్రసంగిస్తారన్నారు.. కావున భక్తాదులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని భాగవత భక్తులు పండితులు చాతుర్మాస వ్రత దీక్ష పఠన శ్రవణ యజ్ఞమునకు విచ్చేసి తీర్థ అన్న ప్రసాదముల స్వీకరించి సర్వదేవతా అనుగ్రహం పొందాలని వారు కోరారు.

కేంద్ర బడ్జెట్‌పై బిజెపి హర్షం

విశాలాంధ్ర-వేంపల్లి: పార్లమెంట్ లో ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ కు 15 వేల కోట్ల రూపాయలు కేటాయించడం హర్షనీయమని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్రమోడీ గ్యారంటీ, చంద్రబాబు నాయుడు ష్యూరిటీ ,పవన్ కళ్యాణ్ సిన్సియారిటీ తో రాష్ట్రంలో ఎన్ డిఏ సర్కార్ ఏర్పడిందని ఆ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని అత్యధికంగా నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు పి సుస్మా,బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ సునీల్ కుమార్ ,మునగల ప్రసాద్ రెడ్డి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో కడప ఉక్కు పరిశ్రమపై నీళ్లు

ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర విభజన చట్టంలో కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను పూర్తి చేస్తామన్న కేంద్ర ప్రభుత్వం ఏటేటా బడ్జెట్లో కడప ఉక్కు పరిశ్రమపై నీళ్లు చల్లుతూనే ఉన్నారని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి తెలిపారు. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ అన్నది, కడప స్థితిగతులనే మార్చి వేస్తుందని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా చేకూరుతాయని, నిరుద్యోగులకు కొంతవరకైనా ఉద్యోగ అవకాశాలు లభించి, ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాది మందికి కడుపు నింపే పరిశ్రమగా నిరుద్యోగులు గంపడ ఆశలతో ఎదురు చూశారని, 2024 25 బడ్జెట్లో కూడా వారికి నిరాశే మిగిలిందని, ఈ ప్రాంత నిరుద్యోగులు కన్నీళ్లు త్రాగి బ్రతకాల్సిందేనని ఆయన నిరాశ చెందారు.

జీవనోపాధికి బ్యాంకుల సబ్సిడీ రుణాలు

విశాలాంధ్ర - వీరబల్లి : జీవనోపాదులకు బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు అందిస్తామని ఏపియం ఖాదర్ వలి అన్నారు. మంగళవారం నాడు స్థానిక వెలుగు కార్యాలయంలో జరిగిన మండల సమాఖ్య కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. సభ్యులు ఆసక్తి గల జీవనోపాదులకు 1లక్ష నుండి 5 లక్షల వరకు 35 శాతం సబ్సిడీ ఉంటుందన్నారు.యూనిట్ విలువను బట్టి రుణం వస్తుందని చెప్పారు.బాంక్ రుణాలు క్రమం తప్పక కట్టె సంఘాలకు 10 లక్షల వరకు వడ్డీ రాయితీ వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సీసీలు కృష్ణయ్య, నాగేంద్ర,శుభద్రమ్మ,కుల్లాయప్ప, సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీదేవి, కార్యదర్శి గులాబ్ జాన్,కోశాధికారి వారాధమ్మ,అకౌంట్లు రాజు,మరియమ్మ, సభ్యులు పాల్గొన్నారు.

నవ్యాంధ్ర బలిజ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లె : 2024-26 కాలానికి నవ్యాంధ్ర బలిజ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక నవ్యాంధ్ర బలిజ సంఘం వ్యవస్థాపకులు కె. వెంకటేశ్వర్లు అధ్యక్షతన మంగళవారం జరిగింది.సంఘం మండల అధ్యక్షులుగా కావలి. ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా గోవింద్ శ్రీకాంత్, సంఘ సలహాదారులుగా యనమల మదన్ మోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గంటా వెంకట కృష్ణయ్య, కోశాధికారిగా యనమల విశ్వనాథ్, గౌరవాధ్యక్షులుగా కడియాల వెంకట సూర్య ప్రసాద్, మచ్చ రెడ్డన్న, దొంతు రవిశంకర్ ప్రసాద్, ఉపాధ్యక్షులుగా మురికినాటి రెడ్డయ్య, నగుబోతు భాస్కర్, రాజా, కటవమీది ఆంజనేయులు, కార్యదర్శులుగా మురికినాటి వేణు, చిన్న కొండు భాస్కర్, గంగిశెట్టి, శివరాంలను ఎన్నుకున్నారు.

కేంద్రబడ్జెట్‌లో రాష్ట్రానికి నిరాశ-కాంగ్రెస్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మంగళవారం నాడు బిజెపి ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల్లో ఆంధ్ర రాష్ట్రానికి పంగనామాలు పెట్టిందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పి.ఎమ్.డి నజీర్ ఆహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రానికి విభజన హామీల్లో ప్రత్యేక హోదాను మర్చిపోయారన్నారు. కడప జిల్లా ఉక్కు ఫ్యాక్టరీని మర్చిపోయారని, ఆంధ్ర రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రత్యేక హెూదా గురించి కానీ మరియు కడప జిల్లా ఉక్కు ఫ్యాక్టరీ గురించి కానీ మాట్లాడకపోవడం దురదృష్టం అన్నారు. ప్రత్యేక హెూదా, కడప జిల్లా స్టీల్ ప్లాంట్ పోరాడి తేవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు.

పోష్ యాక్ట్-2013పై అవగాహన

విశాలాంధ్ర - బద్వేలు : స్థానిక ఆర్‌డీఓ కార్యాలయ సమావేశ మందిరములో పోష్ యాక్ట్ 2013 చట్టము (పోష్ చట్టము) పైన బద్వేలు రెవిన్యూ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి మండల అధికారులకు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత అధికారిణి డి. శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి. శ్రీలక్ష్మి మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపుల నివారణ చట్టము పోష్ యాక్ట్ 2013 ను పటిష్టంగా ప్రతి పనిచేయు ప్రభుత్వ, ప్రైవేటు ఇతర సంస్థలలో పని చేస్తున్న సంఘటిత అసంఘటిత రంగాలకు చెంది 10 మందికి పైగా ఉద్యోగులు కలిగిన సంస్థలు అన్ని కూడా ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి సంవ త్సరం కమిటీ వార్షిక నివేదికను లోకల్ కంప్లైంట్స్ కమిటీకి నివేదించాలన్నారు. చిన్న పిల్లల రక్షణ కొరకై 1098మహిళల సమస్యల కొరకై 181, 112 టోల్ ఫ్రీ నంబర్లకు ఫిర్యాదు చేయవచ్చని తెలియజేసారు. వేధింపులకు గురైన మహిళలు మునిసిపల్ స్థాయిలో మునిసిపల్ కమీషనర్, మండల స్థాయిలో తహసిల్దార్లకు ఫిర్యాదు చేయవచ్చని తెలియజేసారు. బద్వేలు ఆర్‌డీఓ చంద్ర మోహన్ మాట్లాడుతూ ఈ చటాన్ని ప్రతి కార్యాలయాలలో నిష్పక్ష పాతంగా అమలు పరచాలని సూచించారు. బద్వేలు డీఎస్పీ టి. వెంకటేశులు మాట్లాడుతూ, ప్రతి సంస్థ కార్యాలయాలలో ఎటువంటి వేధిం పులు మహిళల పట్ల జరుగకుండా ఉండేందుకు ఈ చట్టం చాల ఉపయోగకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓలు యం. శ్రీదేవి, యస్. శ్రీదేవి ఎన్. లక్ష్మీదేవి బద్వేలు డీఎల్‌పీఓ.వి.రజనీకాంత్,ఎంఆర్‌ఓలు, ఎంపీడీవోలు, ఎంఈఓలు పంచాయత్ రాజ్, పోలీసు అధికారులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, పీడీలు, ఎన్. అశ్వని, పి.వి.సునీత, జి.ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సతీమణి భువనేశ్వరమ్మకు గాజుల ఖాదర్‌బాష ఘున స్వాగతం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరమ్మ మంగళవారం కుప్పం నియోజకవర్గ పర్యటనకు వచ్చిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి,కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్ భాష ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన కుప్పం పట్టణంతో పాటు నియోజకవర్గంలోని పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి భువనేశ్వరమ్మకు పూల బొకేలు ఇచ్చి సాదర స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి భువనేశ్వరమ్మ కుప్పం నియోజకవర్గంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. కుప్పం పట్టణాన్ని అత్యంత సుందరంగా తయారు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించినట్లు తెలియజేశారు. కుప్పం పట్టణంలో స్వచ్ఛత విషయంలో అధికారులు ఎక్కడా రాజీ పడకూడదని,పట్టణ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆమె ఆదేశించినట్లు తెలిపారు.

ఏపీకి కేంద్ర బడ్జెట్లో పెద్దపీట చంద్రబాబు ఘనతే :సుగవాసి ప్రసాద్‌బాబు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘనతే అని రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి, టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఏడాది బడ్జెట్లో ఆంధ్ర ప్రదేశ్ పునర్ నిర్మాణానికి రూ. 15,000 కోట్లు, ఏపీ జీవనాడి పోలవరం ప్రాజెక్టుకి అధిక నిధులు కేటాయింపు ,వైజాగ్ చెన్నై పారిశ్రామిక కారిడార్ నిర్మాణానికి అధిక నిధులు కేటాయింపు, వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ, ప్రకాశం జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రగతికి అనుభవజ్ఞుడైన పాలకుడు అవసరాన్ని గుర్తించి ప్రజలు అద్భుతమైన రీతిలో పట్టం కట్టి నందుకు ప్రతిఫలం నేడు ఏపీ రాష్ట్రానికి కేంద్రం బడ్జెట్లో లభిస్తున్న ప్రాధాన్యతే తార్కాణం అని ఆయన పేర్కొన్నారు.

హర్యానా గవర్నర్‌తో ఎమ్మెల్యే ఆది

విశాలాంధ్ర-యర్రగుంట్ల : హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రే యను ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జమ్మలమడుగు ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి పలు అంశాలపై గవర్నర్‌తో చర్చించినట్లు సమాచారం. దత్తాత్రేయ తెలంగాణా రాష్ట్రానికి చెందిన వారు కావడం గమనార్హం.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి గవర్నర్ దత్తాత్రేయను కలుసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

ఘనంగా బీఎంఎస్ ఆవిర్భావ వేడుకలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రంలో మంగళవారం భారతీయ మజ్దూర్ సంఘ్ ఆవిర్భావ వేడుక మంగళవారం ఘనంగా జరిగింది. ఏపీ పవర్ ఎంప్లాయీస్ యూనియన్ జి 445 బిఎంఎస్ అనుబంధ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రామగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఆర్‌ఎస్‌ఎస్ సీనియర్ నాయకులు కర్నాటి ఎల్లారెడ్డి హాజరై బిఎంఎస్ విశిష్టతను వివరిం చారు. కార్యక్రమంలో రీజనల్ అధ్యక్షులు ఆర్‌వి రంగనాథ్‌తో పాటు వీరారెడ్డి, రాజారెడ్డి, శివరాం, గంగాధర్, ముస్తఫా, షబ్బీర్, హరిచంద్రారెడ్డి, బాబుల్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, పొన్నా సుబ్బరాయుడు, రాంబాబు నాయక్, ప్రదీప్‌రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సోమిరెడ్డిపల్లి సచివాలయం అద్దె భవనానికి తాళాలు

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని సోమిరెడ్డి పల్లె సచివాలయం-2 గత రెండు సంవత్సరాలుగా అద్దె భవనానికి బిల్లు చెల్లించకపోవడంతో బిల్డింగ్ యాజమాన్యం సచివాలయానికి తాళం వేయడంతో అధికారులు చెట్టు కింద కూర్చొని పునరాలోచన చేపట్టారు. సచివాలయ భవనం అద్దె చెల్లించకపోవడంతోనే తాళాలు వేయడం జరిగిందన్నారు.

మైనార్టీలకు భోజనం పెట్టని వార్డెన్‌పై చర్య -విద్యార్థి సంఘాల డిమాండ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం శంకరాపురంలోని ప్రభుత్వ మైనార్టీ కళాశాల వసతిగృహంను మంగళవారం టి.ఎన్.ఎస్.ఎఫ్, పి.ఎస్.యు విద్యార్థి సంఘాల నాయకులు సందర్శించారు. అక్కడ ఉన్న హాస్టల్ స్థితిగతులను పరిశీలించామని తెలిపారు. ఈ సందర్భంగా టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్, పి.ఎస్.యు రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలగా మైనార్టీ కళాశాల బాలుర వసతి గృహంను కనీస వసతులు లేని అద్దెభవనంలో నిర్వహిస్తున్నారు. దాదాపు వందల మంది కెపాసిటీ ఉండవలసిన హాస్టల్ వసతులు లేమివల్ల కేవలం 9 మాత్రమే ఉండడం బాధాకరం అన్నారు. వసతి గృహంలో వంటమనిషి లేనికారణంగా హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు భోజనం వండి పెట్టకుండా ప్రతినెల విద్యార్థులకు ప్రభుత్వం నుండి వస్తున్న మెస్ బిల్లులను ఒక్కొక్క విద్యార్థికి రూ.1400 చొప్పున నగదు రూపంలో విద్యా ర్థులకు ఇస్తున్నట్లు వార్డెన్ తమ దృష్టికి తెచ్చారని తెలిపారు. పార్టీ నాయకుల సొంత భవనాలకు ప్రభుత్వం నుండి అద్దె చెల్లిస్తూ ప్రభుత్వ బోర్డులు వేసుకొని బిల్లులు చేసుకుంటే తెలుగుదేశం ప్రభుత్వంలో చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. 9 మంది వున్న హాస్టల్ భువనంకు ప్రతి నెల యాభైవేల రూపాయలు అద్దె చెల్లిస్తూ ప్రభుత్వ ధనం వృధా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మైనర్టీ సంక్షేమ శాఖ అధికారులు స్పందించి కనీస వసతులు లేని భువనం నుండి అన్నివసతులు వున్న మరోభవనంలోకి మార్చి ప్రతిరోజూ భోజనం వండి పెట్టాలని పేద మైనార్టీ విద్యార్థులు ఉన్నత చదువులకు తోడ్పాటు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కర్యక్రమంలో టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఏటూరి లోకేష్ , ఫరీద్, శ్రీను, భాస్కర్, సమీర్, పి ఎస్ యు నాయకులు హరీష్, మల్లీ, సుభాన్ తదితర విద్యార్థి సంఘ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.